# నవభూమి

www.navabhoomi.in

5 హైదరాబాద్ గురువారం 03, జూలై, 2025


## ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి** ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలని,జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న బేఖాతరు చేస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుని లక్షల్లో దోచుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాలలను కేవలం విద్యాబోధన కేంద్రాలుగా కాకుండా, పుస్తకాలు, స్టేషనరీ సామాన్లు, షూలు, యూనిఫామ్లు విక్రయించే సూపర్ మార్కెట్లుగా మార్చేశాయని ధ్వజమెత్తారు. ఈ దోపిడీతో తల్లిదండ్రుల రక్తాన్ని డబ్బుల రూపంలో పిండేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, లేనిపోని క్లాసుల పేరుతో విద్యార్థుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనిఅన్నారు.కొన్ని పాఠశాలలు కనీసం విద్యాశాఖ అనుమతులు లేకుండానే అడ్మిషన్లు చేసుకుని తరగతులు నిర్వహిస్తున్నాయని, మండల విద్యాశాఖ అధికారులు వీటిని పర్యవేక్షించాల్సింది పోయి కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. వెంటనే అటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని, వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ సంజయ్, నాయకులు అజయ్, శరత్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తా ఏరుకునే వారు నమస్తే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్





**మిర్యాలగూడ నవభూమి, జూలై 2:-** మిర్యాలగూడ పట్టణంలో చెత్తా ఏరుకునే వారు నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైస్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ (ఎన్ఎఎమ్ఎస్టిఇ, నమస్తే) ను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ పరిధిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో చెత్తా ఏరుకునే వారికి నమస్తే పథకంపై నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్యంలో స్వచ్ఛంద భాగస్వామ్యులుగా ఉన్న సుమారు 200 మంది నమస్తే పథకంతో లబ్ధి పొందాలని కోరారు. మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, నమస్తే నోడల్ ఆఫీసర్ శ్వేత మాట్లాడుతూ నమస్తే కింద చెత్తా ఏరుకునే వారు, నిరుపయోగ కార్టన్లు, స్క్రాప్ కొనుగోలు చేసే వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నమస్తే పథకం కింద పావలా వడ్డీకి 5 లక్షల రూపాయలు ఋణ సౌకర్యం, ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు వైద్యానికి చేయూత, 60 ఏళ్లు పూర్తి చేసుకున్న వృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఉంటుందని, అదేవిధంగా పిల్లలకు విద్యా సౌకర్యం ఉంటుందని ఆమె తెలిపారు. నమస్తే పథకాన్ని సవివరంగా వివరించారు, సద్వినియోగం చేసుకుని జీవితాలు బాగు చేసుకోవాలని నవజీవన్ రాష్ట్ర, జిల్లా కో ఆర్డినేటర్లు మారుతి ప్రసాద్, పి.లక్ష్మీకాంతమ్మ కోరారు. సమావేశంలో మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జీ.జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా సిఓ వెంకటేశ్వర్లు, వైహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, సుమారు 200 మంది చెత్త ఏరుకునే పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ట్యూటర్ నియమించిన యువకుడు



**మిర్యాలగూడ నవభూమి జూలై 2:-** మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1 నుంచి 7 తరగతులు చదువుతున్న 75 మంది విద్యార్థులకు సాయంత్రం హోమ్ వర్క్ చేయటంలో సహాయపడుటకు ఒక ట్యూటర్ ను గ్రామ యువకుడు కాకునూరి విజయకుమార్ ఆర్థిక సహకారంతో నియమించారు. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు గ్రామపంచాయితీ ఆవరణలో క్లాసు నిర్వహిస్తున్నారు. సహకరిస్తున్న కాకునూరి విజయ్ కుమార్ కు గ్రామ పంచాయతీ కార్యాలయం హాలును వినియోగించుకునే అవకాశం ఇచ్చిన గ్రామ కార్యదర్శి రమణకి ధన్యవాదాలు తెలిపారు.

## బురదమయమైన రోడ్లపై మొరం వేయాలని ఆదేశించిన కమిషనర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ నవభూమి జూలై 2:-** రోడ్లు బురద మయం కావడంతో మొరం వేయాలని అధికారులను మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అధికారులు బుధవారం పరిశీలించీ ఆదేశించారు.వర్షాలు రావడం వలన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ వేసిన చోట మట్టి కుంగి పోవడం వలన ప్రజలకు రాక పోకలకు అంతరాయం కలుగుతున్నదని కమిషనర్ జి.శ్రీనివాస్ కు కంప్లైంట్ రావడంతో బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.వెంకన్నలు ఈదులగూడ పెట్రోల్ పంప్ ఎదురుగా మయూరి నగర్ రోడ్డు , మూడో వార్డు తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలని పరిసర ప్రాంతాలలో స్వయంగా పర్యవేక్షించి మున్సిపల్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ లకు వర్షాల కారణంగా ఇలాంటి రోడ్లకు మట్టి లేదా డస్ట్ మొరం వేయించి ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు.





## ఉద్యోగాల సాధనకై జూలై 4న ఛలో సెక్రటేరియట్

- ◆ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి నోటిఫికెషన్స్ వేయాలి
- ◆ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్



**మిర్యాలగూడ నవభూమి, జూలై 2:-** రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికెషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిర్యద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 4న జరిగే సెక్రటేరియట్ ముట్టడికి డివైఎఫ్ఐ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు యువతీ యువకులు హాజరై చలో సెక్రటరియేట్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడలో నిర్వహించిన డివైఎఫ్ఐ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందనీ ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. గత బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి రూ.4000లు నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగ భృతి అనే పేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. గొప్ప గొప్ప ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పి దరఖాస్తులను స్వీకరించి జూన్ 2న లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నేటికీ ఏ ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సాధనకై ఈ నెల 4న జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు పతని శ్రీను, నాగేంద్రప్రసాద్, వదుద్, బిక్షం, వినోద్, బాబు, ఆశీర్వాదం, శ్రీను పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని

# మంత్రులకు వినతిపత్రం

◆ సమర్పించిన యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్








**నల్లగొండ-నవభూమి:-** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి, మరియు రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి,నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి గార్లకు నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని యాదవ విద్యావంతుల వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ గారి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని రెవెన్యూ అతిథి గృహంలో కలిసి వినతి పత్రాలు వేరు వేరుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లి నాగరాజు యాదవ్ గారు మాట్లాడుతూ ఈసారి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. నల్లగొండ జిల్లాకు గతంలో ఉన్న ప్రభుత్వం రెండు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, ఒక కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లాలో యాదవులకు ప్రాధాన్యత లేదన్నారు. కావున సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తున్న ఈ ప్రభుత్వంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి గతంలో %చీూఖ×% యువజన కాంగ్రెస్ లో పని చేసి పార్టీకి విధేయుడుగా ఉన్న యువ నాయకులకు ఇస్తే బాగుంటుందన్నారు. జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇస్తే భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో అండగా ఉంటామని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో యాదవ విద్యావంతుల వేదిక అసోసియేట్ అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి కుంటిగొర్ల లింగయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు నడ్డి శంకర్ యాదవ్, పట్టణ ప్రచార కార్యదర్శి జానాపాటి శంకర్ యాదవ్, పట్టణ కోశాధికారి మోదాల రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారిగా సీనియర్ జర్నలిస్ట్ మల్లేపల్లి లక్ష్మయ్య





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

YAT & C (T&PMU) Department - TGTDC - Buddhavanam Project- Appointment of Sri Mallepally Laxmaiah as Special Officer - Orders - Issued.

YOUTH ADVANCEMENT TOURISM AND CULTURE (T&PMU) DEPARTMENT
G.O.Rt.No. 197 Dated: 30-06-2025
Read the following:-

1. G.O.Rt.No. 27, YAT & C (T&PMU) Department, Dated: 02-02-2024.
2. From the Hon'ble Minister (T&C), Letter No. 2199/Min(P&E,T,C&A)/2024, Dated: 09-05-2025.

*****

ORDER:

Government, hereby appoint Sri Mallepally Laxmaiah as Special Officer for Buddhavanam Project, Telangana Tourism Development Corporation (TGTDC) for a period of 2 years with immediate effect keeping in view of his exceptional track record as Special Officer, Buddhavanam from 2016 to 2024 and his deep understanding of BVP and as well to attract more number of tourist across the Globe, which will strengthen Telangana Tourism Development duly relieving the Managing Director, Telangana Tourism Development Corporation Limited from incharge of the Special Officer, Buddhavanam issued vide reference 1st read above.

2. The Managing Director, Telangana Tourism Development Corporation Limited, Hyderabad shall take necessary action in the matter and furnish terms and conditions to the Government for issue of the same.


(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

JAYESH RANJAN
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Managing Director,
Telangana Tourism Development Corporation Limited, Hyderabad.
Sri Mallepally Laxmaiah, Special Officer
Buddhavanam Project, Hyderabad
Copy to:
The Special Secretary to Chief Minister.
The PS to Minister for Tourism and Culture.
The PS to Special Chief Secretary to Government, YAT & C Department
SF/SCs.

//FORWARDED::BY ORDER//
SECTION OFFICER

**అల్వాల్-నవభూమి:-** తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన నాగార్జున కొండలో బుద్ధవనం ప్రత్యేక అధికారిగా సీనియర్ జర్నలిస్ట్ మల్లేపల్లి లక్ష్మయ్య ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కూడా కెసిఆర్ ప్రభుత్వంలో 2016 నుండి 2023 వరకు మల్లెపల్లి లక్ష్మయ్య ప్రత్యేక అధికారిగా కొనసాగా రు. తెలంగాణలో బౌద్ధ మతానికి సంబంధించిన ఆనవాళ్లు అనేక చోట్ల ఉన్నాయి. అందులో చారిత్రాత్మక అతి పురాతనమైన ప్రాంతం నాగార్జున కొండ దానిని ప్రపంచ ఖ్యాతి గడించే విధంగా విశేషంగా అభివృద్ధి చేశారు మల్లెపల్లి లక్ష్మయ్య . ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోదావరిఖని ప్రాంత నివాసి అయిన మల్లేపల్లి లక్ష్మయ్య వామపక్ష భావజాలంతో ప్రాంతీయంగా పనిచేసారు. ప్రాథమికంగా ఉదయం, వార్త, ఆంధ్రజ్యోతి పత్రికల్లో పనిచేసిన ప్రధానంగా సుప్రభాతం పత్రిక ద్వారా మల్లెపల్లి లక్ష్మయ్యగా పాఠకులకు పరిచయం అయ్యారు. ఆ తర్వాత క్రమంలో సామాజిక నేపథ్యం, దళితుల సమస్యల పైన దినపత్రికలలో వ్యాసాలు రాయడంతో స్వతంత్ర జర్నలిస్టుగా కాల మిస్టిగా పనిచేస్తున్నారు . సామాజిక సమస్యలు, దళితుల సమస్యలు, బౌద్ధమత ప్రచారానికి ఆయన ప్రాధాన్యతనిస్తున్నారు . ప్రధానంగా 1990 దశకంలో ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సర్పంచులు ఎన్నికైన దళిత ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులను ఇచ్చారు. వారి వారి హోదాల్లో హక్కులు అధికారాలు రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పిస్తూ అందరికీ పరిచయస్తులయ్యారు . మరోవైపు తెలంగాణ విద్యావంతుల వేదిక ఏర్పాటు సమస్యలపై నిలదీశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రారంభం నుండి ఉద్యమ నాయకుడు కేసీఆర్ కు అండగా నిలిచారు . తెలంగాణ జేఏసీలో కోదండరాముతో పాటు జేఏసీ ఉపాధ్యక్షులుగా సేవలందించారు . ప్రధానంగా దళితుల కోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం కేటాయించే సబ్ ప్లాన్ నిధులు ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్నారని సబ్ ప్లాన్ నిధులు కేవలం దళితులకు ఖర్చు చేయాలని అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో అసెంబ్లీలో సబ్ ప్లాన్ చట్టం చేసిన కార్యక్రమాల్లో ప్రధాన భూమిక పోషించిన వారిలో మల్లేపల్లి లక్ష్మయ్య ఒకరు . దీనితోపాటు సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్ ని హైదరాబాద్ యూసుఫ్ గూడా లో ఏర్పాటుచేసి జర్నలిస్టులకు గ్రామీణ ప్రాంత విలేకరులకు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రజా పాలన ప్రభుత్వం తిరిగి బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా రెండు సంవత్సరాల కాల పరిమితికి నియమిస్తూ జీవో నెంబర్ 197 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది . టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంలో కీలక భూమిక పోషించారు. కెసిఆర్ తో పాటు ప్రతి సమావేశంలో పాల్గొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే శాసనమండలి సభ్యునిగా కానీ, శాసనసభ్యుల ఐతారని ఒక దశలో మంత్రి కూడా అవుతారని అభిమానులు కోరుకున్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా పదవి కట్టబెట్టి చేతులు దులుపుకుంది..



## పదో తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ






**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 02:** పురపాలక చంద్రంలో బుధవారం అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ పుట్టినరోజు సందర్భంగా జడ్పిహెచ్ఎస్ బాలుర, బాలికల పదో తరగతి విద్యార్థులకు 130 మందికి నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించారు అనంతరం మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా టీ.ఆర్. ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రోత్సహించే విధంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని ఆయన ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని తన ఆకాంక్షను అందు విధంగా విద్యార్థుల కోసం తన వంతుగా సహాయం చేరడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి బాలిక పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గోనిగంటి వెంకటేష్, చేనేత నాయకులు పాలాది యాదగిరి, టిఆర్ యువసేన అధ్యక్షుడు వల్లందాస్ ప్రవీణ్, నాయకులు వల్లందాస్ నవీన్, కీర్తి సంజీవ, జింకల జై సూర్య, ఆటిపాముల మహేందర్, తదితరులు ఉన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి



**రామకృష్ణాపూర్-నవభూమి:** రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలకు బస్సు సౌకర్యం కల్పించాలని పట్టణ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల బస్ డిపో మేనేజర్ శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో బస్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య ,పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి ఫౌల్, నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య ,మామిడి గోపీ,వనం సత్యనారాయణ,ఎగుడు మొండి, మారపెల్లి రవి, పోలవేన చందర్, సిరికొండ రాయమల్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు ద్వారా లేఖలు పంపించిన మండల మత్స్య కార్మిక సంఘం నాయకులు



**వీపనగండ్ల, జులై 3 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల మత్స్య కార్మిక సంఘం నాయకులు సభ్యులు చేప పిల్లలకు బదులుగా నగదును మత్స్య కార్మిక సంఘం పేరుమీద బదిలీ చేయాలని లేఖలు రాసి పంపించారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక జిల్లా సంఘం అధ్యక్షులు జి బాలయ్య మాట్లాడుతూ,,, ఉత్సాకారులు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మత్స్య కార్మిక సంఘానికి ఐదు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని, మత్స్య కార్మికులు వాతావరణ అనుకూల పరిస్థితిలో చేప పిల్లలనుకొని పెంపకం చేపడతారని అన్నారు. కాంట్రాక్టర్లు, మధ్యవర్తుల ద్వారా చేప పిల్లలను సరఫరా చేయడంలో లక్షలాది రూపాయలు మత్స్య కార్మిక సంఘాలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మా విజ్ఞప్తిని పరిశీలించి నచ్చకంగా సంఘాలకు నగదు బదిలీ చేయాలని కోరారు. వీపనగండ్ల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నక్క వెంకట్ స్వామి, మాజీ అధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య, లక్ష్మయ్య,నక్క విష్ణు, నక్క ఈశ్వర్, భాను ప్రకాష్, రామకృష్ణ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు ద్వారా లేఖలు పంపించారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో పల్లె దవాఖానకు ఫ్రిడ్జ్ అందచేత

**జన్నారం, నవభూమి:-** మండలంలోని కలమడుగు గ్రామంలో ఇటీవలే ప్రారంభమైన ప్రభుత్వ పల్లె దవాఖానకు ఆగ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ దుర్గం గంగాదేవి కి ఫ్రిడ్జ్ అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గంగాదేవి మాట్లాడుతూ పల్లె దవాఖానకు ఫ్రిడ్జ్ అందచేసిన యాదవ్ సంఘం కి కృతజ్ఞతలు తెలిపారు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు విశ్వాస,సులోచన, ఆశా వర్కర్లు సువర్ణ, శైలజ మరియు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్ గురువారం 03 । జులై,2025



# గ్రామాల్లో ప్రయాణం.. ప్రాణ సంకటం

**మహాముత్తారం జులై 1 నవభూమి:** మహాముత్తారం మండలంలోని వివిధ గ్రామాల మధ్య రహదారులు పూర్తిగా దెబ్బతిని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజలు వాపోతున్నారు. బోర్లగూడెం-నర్సింగాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణ సౌకర్యానికి ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాంబర్ రోడ్డుపై కంకర కొట్టుకుపోయి రోడ్డంతా గుంతలు ఏర్పడి బురదమయం అయింది. ఈ రోడ్డు భూపాలపల్లికి వెళ్లే మెయిన్ రహదారి కావడంతో నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండి వాహనాలు ఒకదానికొకటి ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిమ్మగూడెం నుండి యత్నారం, సింగంపల్లి, కనుకునూరు వరకు మహాముత్తారం నుండి వజినపల్లి, పోలారం నుండి ఊట్లపెల్లి గ్రామాల్లో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మారుమూల పల్లెల్లో రోడ్లు బాగాలేక వ్యవసాయం చేసుకునే రైతన్నల గోస వర్ణనాతితం, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని పత్రికల్లో చదవడమే గాని ఆచరణలో లేదని వాపోతున్నారు. మండలంలోని రాజకీయ ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు రోడ్లపై ఎందుకు శ్రద్ద పెడుతలేరని ప్రజలకు ఏమైనా ఇంతేనా అంటున్నారు. ప్రభుత్వాలు మారిన రోడ్లు మారకపోవడంపై ప్రజలు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని మహాముత్తారం మండలంలోని గిరిజన గ్రామాల్లో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నూతన రోడ్లు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం..సోషల్ మీడియా కోఆర్డినేటర్ భరత్ చారి



**వీపనగండ్ల, జులై 2 నవభూమి** జులై మూడవ తేదీన హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామస్థాయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సోషల్ మీడియా కోఆర్డినేటర్ భరత్ చారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, పదిహేను వేల మంది గ్రామస్థాయి నాయకులతో లాల్ బహుదూర్ స్టేడియంలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం బహిరంగ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు



**వీపనగండ్ల జులై 2 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎంఆర్సీ, బీసీ కాలనీ పాఠశాల, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు భాను ప్రకాష్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో ప్రవేశాల గురించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు.అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం పరిశుభ్రమైన నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల గదిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయులు సాయి లత, కల్పన ఉపాధ్యాయులు సుస్మిత, రవి, రంజిత్, సి అర్ పి వెంకటేష్ ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల జులై 2 నవభూమి** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన కొత్తకోట కళ్యాణి కి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుంచి 20,500/- రూపాయల చెక్కు మంజూరు చేయించడం జరిగింది. అలాగే లబ్ధిదారుల కుటుంబాలకు నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట భాస్కర్, రంగపురం తిరుపతయ్య, పోచమోని మల్లేష్, మండ్ల శివుడు,తడకల రాముడు, ఈ సందర్భంగా కొత్తకోట కళ్యాణి కుటుంబ సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు కు గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ లెవెల్ ట్రైనింగ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎంఆర్ఓ

### పాలకుర్తి ఎంఆర్ఓ ఎం.నాగేశ్వర చారి




**పాలకుర్తి నవభూమి జూలై 02** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో పాలకుర్తి ఎంఆర్ఓ ఎం నాగేశ్వరచారి తెలంగాణ బూత్ లెవెల్ ఆఫ్ ఎలక్షన్ కమిషన్ కండక్ట్ చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా బూత్ లెవెల్ అధికారులకు ట్రైనింగ్ కార్యక్రమంలో పాలకుర్తి నియోజక పరిధి లో ఉన్న సహాయ ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు, బీఎల్ఓలకు సూపర్వైజర్లు వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఏం. నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...ప్రతి బీఎల్ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాహన కల్పించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్కాన్ ఆపరేషన్ కింద బాలకార్మికుడికి విముక్తి

**మిర్యాలగూడ నవభూమి జూలై 2:-** మిర్యాలగూడ మండలం కొత్తపేట తండాకు చెందిన ధనావత్ బాలునాయక్ బాల కార్మికుడిని పనిలో పెట్టుకుని బుధవారం బాలుడిచేత పిల్లర్ గుంతలు తీయిస్తుండగా ఆపరేషన్ ముస్కాన్ టీం 11 ఇన్చార్జి బనావత్ శ్రీనివాస్ ముస్కాన్ టీం సభ్యులతో కలిసి బాల కార్మికుడిని పని నుండి విముక్తి కలిగించారు. పనిలో పెట్టుకున్న ధనావత్ బాబుపై చట్టరీత్య చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేశామని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.ఎవరైనా బాల కార్మికులను ఎటువంటి పనిలో పెట్టుకున్న వారిపై చట్టరీత్య చర్య తీసుకొంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వేములపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం.ప్రసాద్ మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ కానిస్టేబుల్ ఎం సైదులు, మిర్యాలగూడ టూ టౌన్ కానిస్టేబుల్ సిహెచ్.సైదులు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కు చెందిన డబ్ల్యూ పిసి ఎం నీలా కార్మిక శాఖకు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆర్.పాషా, డిసిపియు డిపార్ట్మెంట్‌కు చెందిన రాము, ఆశ్రిత ఎన్జీవో సంస్థకు చెందిన జి కవితలున్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనలో విఫలమైతే

- రాష్టంలోని బిసి నాయకులందరికీ పసుపు కుంకుమ గాజులు పంపిణీ చేస్తాం
- బీసీ మహిళా సంఘ నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి హెచ్చరిక



**జన్నారం, నవభూమి:-** స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి రాష్ట్ర గవర్నర్ ఆమోదం పొంది ఢిల్లీకి పంపించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం తరపున ఢిల్లీలో కూడా సదస్సు నిర్వహించడం జరిగింది.అప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పార్టీల బీ సీ సంఘాల ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాన మంత్రి తో బిసి రిజర్వేషన్లు సాధనకు ప్రయత్నం చేస్తాననిసీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.కానీ ఇప్పటికే మూడు నెలలు గడిచినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదు.కేంద్రంలో ప్రభుత్వం పరిపాలన చేస్తున్న బీజేపీ పార్టీ నాయకులు కూడా స్పందించడం లేదు.హైకోర్టు మూడు నెలల గడువు ఇచ్చినది 30 రోజుల లోపల రిజర్వేషన్ల విషయం తెల్చుకోవాలని కోరుతూ సూచించినందున ఇప్పటికే వారం పది రోజులు గడిచిపోయినాయి ఇంతవరకు రాష్ట్రంలోని బీ సీ సంఘాల నాయకుల నుండి రాష్ట్ర ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఒత్తిడి తేలేకపోతున్నారు. అలాగే ఢిల్లీకి వెళ్లి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయడానికి కూడా రాష్ట్రంలోని బీసీ నాయకులు ప్రయత్నం చేయడం లేదు.ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మహిళా విభాగం తరఫున రాష్ట్రంలోని బిసి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందరికీ హెచ్చరిక చేస్తున్నాం బీసీ రిజర్వేషన్ల సాధనలో విఫలమైతే ! తెలంగాణ రాష్ట్రంలోని బిసి నాయకులు అందరికీ పసుపు కుంకుమ గాజులు పంపించడం జరుగుతుందని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మహిళా విభాగం నాయకురాలు కుమ్మరి కోడూరు లీలావతి ప్రజాపతి బుధవారం హెచ్చరించారు.వెంటనే స్పందించి స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ రాష్ట్రంలోని బీ సీ నాయకులు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందరూ ప్రయత్నించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం బీసీ కే యు పి ఎస్ అధ్యక్షురాలు పేరం అలేఖ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ మూల రేణుక, తరిగొప్పుల లక్ష్మి పాల్గొన్నారు.

# సిపిఎస్ వెంటనే రద్దుచేసి, ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

- రాచకొండ ఉపేందర్,టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి





**మహబూబాబాద్ టౌన్ జూలై 2,నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, సిపిఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ డిమాండ్ చేశారు.టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన బాలికోన్నత పాఠశాల, నంది నగర్, అనంతారం, గాంధీపురం, బేతోల్, మాధవాపురం, మల్యాల తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా సిపిఎస్ రద్దు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు.సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్)ని 2025 ఏప్రిల్ నుంచి అమలు చేస్తోందని, ఈ పథకం పాత పెన్షన్ విధానానికి ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని ఉపేందర్ స్పష్టం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని యథాతథంగా అమలు చేయడమే సమస్యకు సరైన పరిష్కారమని ఆయన అన్నారు.ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ దారులకు నష్టం కలిగించే చట్టాన్ని రహస్యంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోందని, ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినట్లు తెలిపారు. ఒకవేళ ఈ బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొంది, రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారితే, పాత పెన్షన్ దారులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.సిపిఎస్ రద్దు కోసం ఇటీవలి కాలంలో చేస్తున్న ఉద్యమాలు బలహీనపడ్డాయని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం వంటి సాంకేతిక కార్యక్రమాలతో సిపిఎస్ రద్దు సాధ్యం కాదని, ఉద్యోగులు ఐక్యంగా బలమైన ఉద్యమ కార్యాచరణతో పోరాడాలని ఉపేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఎస్ వెంకటేశ్వర్లు, పి హరిణి, పి అనసూయ, జె నాగలక్ష్మి, కె గిరిజ, టి పద్మావతి, డి విజయలక్ష్మి, జి శ్వేత, మంజుల రాణి, బి మంగీలాల్, దబ్బ నరేష్, సోమ రవి, వి.ఎం.డి రఫిక్, సోమ శ్రీనివాస్, పి ధనుంజయ నాయుడు, బాల్కొండ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టానికి తూట్లు యథేచ్ఛగా తవ్వకాలు

- సహజ సంపదను లూటీ చేస్తున్న ఇసుక దొంగలు
- చుట్టపుచూపుగా రెవెన్యూ అధికారుల తనిఖీలు
- హెచ్చరించిన ఆగని ఇసుక తవ్వకాలు



**చేవెళ్ల, ప్రతినిధి జూలై 02 నవభూమి :**వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు కొందరు అక్రమార్కులు. ఇసుక దొంగలు ఈసీ వాగులో సహజ సంపదను లూటీ చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల చుట్టపుచూపు తనిఖీలతో రెచ్చిపోతున్న ఇసుక దోపిడీదారులు. పట్టపగలే జోరుగా ఇసుక తవ్వకాలతో వాగును తోడేస్తున్నారు. గ్రామస్తుల పిర్యాదులు రెవెన్యూ అధికారులకు శరమాము లైపోయింది. మొయినాబాద్ మండలం నక్కలపల్లి శివారులోని ఈసి వాగులో పట్టపగలే ఇసుక ట్రాక్టర్లు జాతరను తలపిస్తున్నాయి. ఎవ్వరికి అనుమతి ఉండదు.. ఏ అధికారి కూడా ఇదేమిటని ప్రశ్నించి చర్యలు తీసుకోరు. దీంతో అక్రమార్కుల ఆగడాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. మొయినాబాద్ మండలంలో ఈసి వాగును పూర్తిగా ఖాళీ చేస్తూ సహజ సంపదను లూటీ చేస్తున్నారు. ఇసుక అక్రమార్కులకు జేబులు నింపే కల్పతరువుగా మారింది. ఇంత జరుగుతున్నా అడ్డు చెప్పాల్సిన రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసిన స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపించడం గమనార్హం.హెచ్చరించిన ఆగని ఇసుక తవ్వకాలు ఇసుక దోపిడీని సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్నా..ఇసుక దొంగలకు అవేవీ పట్టనట్లు దోపిడీకి తెగబడుతున్నారు. ఈసి వాగులో దృశ్యాలు చూస్తే అధికారుల పర్యవేక్షణ కొరబడిందని చెప్పక తప్పదు. పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ప్రతి రోజు ఈసి వాగు జాతరను తలపిస్తుంది. మొయినాబాద్ మండలపరిధిలోని నక్కలపల్లి శివారులోని ఈసి వాగులో ఇసుక తోడి, ఊరికి సమీపంలో పెద్ద ఎత్తున డంప్ చేసి ట్రాక్టర్లతో తరలిస్తు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. పట్టపగలే వాగులో ట్రాక్టర్లు చక్కర్లు కొడుతూ వాగులోని ఇసుకను కాలువ పైన పెద్ద ఎత్తున డంపు చేస్తున్నారు. నక్కలపల్లి, హైతాబాద్ బ్రిడ్జ్ పక్కన అడ్డాగా చేసుకుని పగలు, రాత్రి తేడా లేకుండా ఈసి వాగును అక్రమార్కులు చెరపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందజేయాలనే సంకల్పానికి ఇసుక దొంగలు తూట్లు పొడుస్తున్నారు. అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వాగుల్లో ఇసుక కనుమరుగయ్యే ప్రమాదం అక్రమార్కుల ధనార్జనకు వాగులు తమ సహజత్వాన్ని కోల్పోతుండగా, ఆయా పరీవాహకాల్లో ఉండే గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. చాలా గ్రామాలు, గ్రామాలలో యాసంగి పంటకు నీరు అందకుండా పోతోంది. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ యథేచ్ఛగా ఇసుక తరలిస్తుండటంతో రానున్న రోజుల్లో ఈసి వాగు పరివాహక ప్రాంతాల రైతులు గడ్డుకాలం ఎదుర్కొవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. కొంత మంది ఇసుకను వచ్చే వానాకాంలో సొమ్ము చేసుకోవడానికి భారీసంఖ్యలో డంప్ చేసుకుంటున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జోరుగా అక్రమ దందా అయితే ఇసుకను అక్రమార్కులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జోరుగా అక్రమ దందా కొనసాగుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక 4 వేల నుండి 5వేలకు ట్రిప్పు అమ్ముకుంటున్నారని గ్రామస్థులు అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుకకు ప్రభుత్వం ఉచితం ప్రకటించక ముందే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో , గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు ఇసుకను సరఫరా చేస్తూ ఇంటినిర్మాణదారుల జేబులు లూటి చేస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలపై , రెడ్ హ్యాండెడ్ గా ఇసుక ట్రాక్టర్ల మొయినాబాద్ మండలం రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇక్కడ అక్రమ ఇసుక తవ్వకాల వెనుక అధికార పార్టీకి చెందిన కొంతమంది లోకల్ చోట లీడర్లు అధికార యంత్రాంగానికి , ఇసుక అక్రమ దారులకు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ ఇసుక దోపిడీ దారులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మొయినాబాద్ మండల రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టి ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## మాజీ సర్పంచ్ తండ్రి మృతి.. పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**రామగిరి, జూలై 02 నవభూమి న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తండ్రి ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కొండు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈయన వెంట పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, కరీంనగర్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి మనోహర్ మాజీ వార్డ్ సభ్యులు తన్నీరు ప్రదీప్,కొండు వేణుమాధవ్,కొండు ప్రతాప్ లు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

### తోటి మిత్రునికి అండగా నిలిచిన స్నేహితులు



**పాలకుర్తి నవభూమి జూలై 02** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బ్యాండ్ కళాకారుల సంఘం మండల అధ్యక్షులు ఎండి. అబ్బాస్ అలీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,తన కుమారుడు ఎండి, మాశూక్ చిన్ననాటి స్నేహితులు (క్లాస్మేట్స్) బాధిత కుటుంబానికి బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందచేశారు.ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితుడు మాశూక్ తండ్రి అబ్బాస్ ఆలీ మృతి చెందడంతో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సలేంద్ర సోమన్న, పొన్నాల శోభన్ బాబు, ముత్తోజు రాజు, ఇండ్ల సునిత, బెల్లి యుగేందర్, కమ్మగాని మధు, కమ్మగాని కుమార్, చిట్యాల మధు, ఆవిరినేని పోతనరావు, వీరమనేని గోపి రావు, రామగిరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసి వైస్ ప్రెసిడెంట్

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి నవభూమి జూలై 02** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామికి కలిగిన అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.మంత్రి కూడా ఝాన్సీ రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని తెలిపారు.పార్టీని బలోపేతం చేసేందుకు నాయకత్వంలో ఐక్యత అవసరమని, అందులో ఝాన్సీ రెడ్డి పాత్ర ప్రాముఖ్యతను మంత్రి కొనియాడారు.

## స్థానిక ఎన్నికల విజయమే బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి

**పాలకుర్తి నవభూమి జూలై 02** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ముఖ్య కార్యకర్తల సమవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో, ప్రతి వాడ వాడన గులాబీ జెండా ఎగిరేయాలని, ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పోరాడాలని గ్రామ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోలుకొండ ఎంపీటీసీ పరిధి ఇంచార్జ్ కొల్లూరి సోమయ్య, జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వా మల్లేశం, దేవరుప్పుల మండల ఇంచార్జ్ గాంధీ నాయక్, కోలుకొండ గ్రామ ఇంచార్జ్ గొడుగు మల్లికార్జున్, తాజా మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ అప్పగింత వేగవంతం చేయాలి

**కొత్తకోట, నవభూమి:–** కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అప్పగింత ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొత్తకోట మండలాల్లోని రైస్‌మిల్లులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. వనపర్తి మండలంలోని కిష్టగిరిలో లక్ష్మీ నరసింహా ఇండస్ట్రీస్‌ను జిల్లా మేనేజర్, సివిల్ సప్లై సీఎస్ జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ బాలు నాయక్‌తో కలిసి తనిఖీ చేశారు. సీఎంఆర్ అప్పగింత ప్రస్తుత స్థితిని పరిశీలించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, బియ్యం అప్పగింతలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. నిర్దేశిత సమయం కంటే ముందే సీఎంఆర్ అప్పగింత పూర్తి చేయాలని సూచించారు. అందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని అధికారులకు, మిల్లు యజమానులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, పౌర సరఫరాల శాఖకు అందించడం ఎంత ముఖ్యమో వివరించారు. అనంతరం కొత్తకోట మండలంలోని ముమ్మళపల్లి, సంకిరెడ్డిపల్లి గ్రామాల శివారులోని ఆగ్రో ఇండ్రస్ట్రీస్, కొట్టం రైస్ మిల్లులను తనిఖీ చేశారు. సీఎంఆర్ అప్పగింతలో మిల్లర్లు నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్




**మిర్యాలగూడ నవభూమి జూలై 22:–** ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని విద్యార్థులు విద్యార్థినిలు వస్తుంటే అనేక సమస్యలతో ఈ విద్యా సంవత్సరం వారికి స్వాగతం పలుకుతుందని అన్నారు. దామరచర్ల మండలంలోను అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలో సరిపడా బాత్రూం సౌకర్యం కల్పించాలని వాటర్ సౌకర్యం ఆటవస్తులు అందించాలని అన్నారు విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటా ఉన్నారు ఇలాంటి సమస్యలు ప్రభుత్వ పాఠశాలలో కూరుకపోతే పేద మధ్యతరగతి విద్యార్థులు ఏరకంగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో దామరచర్ల మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అజయ్, విష్ణు, సాగర్, నాగ పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



**వాంకిడి (నవభూమి ):** ఎరువులు అధిక ధరలకువిక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే హెచ్చరించారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులలోని రికార్డులను, సరుకు నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల వివరాలను షాప్ ఎదుట బోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎరువులను బ్లాక్ చేసినట్లు తెలిస్తే వారిపై శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు దశలవారీగా ఎరువులు వస్తాయని రైతులు ఎక్కడ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాకు వచ్చిన ఎరువులను రైతులందరికీ అందజేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

# హాస్పిటల్లో విధులకు గైర్హాజరు

**మహాముత్తారం జులై 02 నవభూమి:** మహాముత్తారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్లో ఓ ఉద్యోగి కాంట్రాక్టు బేసిక్ పై కాంటిజెంట్ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు రికార్డులో నమోదయింది. అయితే ఆ ఉద్యోగి ఏ ఒక్క రోజు కూడా విధులకు హాజరు కాకుండా జీతం తీసుకుంటున్నాడని అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంపై మండల వైద్య అధికారిని సంప్రదించగా.. ఎప్పుడో ఒకరోజు విధులకు హాజరవుతాడని అది కూడా పొద్దంతా ఉండకుండా మధ్యలోనే వెళ్లిపోతాడని తెలిపారు. హాస్పిటల్ లో విధులకు హాజరు కాకుండా ఆ ఉద్యోగి తనను ఎవరు ఏమి చేయలేరని యదేచ్ఛగా తిరుగుతున్నాడు. ప్రభుత్వ అధికారులు కూడా చూసి చూడనట్లుగా వెళుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సదరు కాంట్రాక్టు ఉద్యోగిపై జిల్లా డిఎంహెచ్వో అధికారి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రోడ్ల మరమ్మతులు చేపట్టిన యువకుడు కండెల వినయ్



**మహాముత్తారం జూన్02 నవభూమి:** మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ కుమారుడు కండెల వినయ్ రైతుల సహకారంతో రేగడి గడ్డపై రోడ్ల మరమ్మతులు చేపట్టారు. వర్షాకాలంలో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నాడు. తను ఒక రైతుగా గ్రామ ప్రజలు, రైతులు చేన్లు, పొలాలలోకి వెళ్లడానికి అనుగుణంగా రోడ్లు బాగు చేస్తున్నట్లు తెలిపాడు. గ్రామ పంచాయతీ పరిధిలోని రైతుల సహకారంతో రోడ్ల మరమ్మత్తుల పని కొనసాగిస్తున్నట్లుగా వినయ్ తెలిపాడు.

# ఆయిల్‌పామ్ పంటలు సాగు చేసే రైతులకు ప్రోత్సాహం

**కొత్తకోట, నవభూమి:** ఆయిల్ పామ్ పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ సమీపంలో రైతు తిరుపతి తన వ్యవసాయ పొ లంలో పామాయిల్ మొక్కల నాటారు. ఈ సం దర్భంగా ఉద్యన శాఖ అధికారులు రైతులతో స మావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెట్ట భూముల కు బోరు మోటారు ద్వారా నీటి సౌకర్యం ఉన్న రైతులు ఏమి ఆలోచించకుండా వాణిజ్య పంట ల్లో అధిక లాభాలు వచ్చే ఆయిల్ పామ్ సాగు పై దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసుకునే రైతులు వ్యవసాయ అధికారులను సంప్రందిస్తే రాయితీతో మొక్కలు, డ్రిప్ సిస్టం పైపులు, పరికరాలు, ఎరువులు ఇవ్వను న్నట్లు చెప్పారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

### ◆ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 02:** రాష్ట్ర కేంద్రంలో బిజెపి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ప్రక్రియను ప్రారంభించిందని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎమ్మెల్యే కోరారు. పురపాలక కేంద్రంలో బుధవారం పోచంపల్లి అర్బన్ బ్యాంక్ హాల్లో ప్రొఫెసర్ తడక యాదగిరి రచించిన రాజ్యాంగ సంక్షిప్త పుస్తకాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే నిజమైన హక్కులను మనం పొందుతామని ఆయన తెలిపారు. కాగా ఎన్నో పేజీలు ఉన్న రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరికి సంక్షిప్తంగా అర్థమయ్యే విధంగా ప్రొఫెసర్ తడక యాదగిరి పుస్తకాన్ని రచించడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలు గ్రంథాలయాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు వాటిని పట్టించుకునే స్థితిలో లేవని ఆయన అన్నారు. దేశంలో 30 వేల గ్రంథాలయాలు ఉన్న అందులో తెలంగాణలో 600 గ్రంథాలయాలు ఉన్నాయని ఆయన తెలిపారు కాగా వీటిని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపుతున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రంథాలయాన్ని పూర్తిగా అబ్రివేషన్ మార్చడంతో పాటు అన్ని విధాలుగా పుస్తకాలను అందించి విజ్ఞాన ఘనంగా అందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసే విధంగా ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. కాగా పోచంపల్లి గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి ఈ సందర్భంగా చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్ కోరిక మేరకు పోచంపల్లి గ్రంథాలని పూర్తిస్థాయిగా అప్గ్రేడ్ పరిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన హామీ ఇచ్చారు . ఈ సమావేశంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా బొమ్మ జతిన్ ఉన్నత చదువుల కోసం 30 వేల







రూపాయలవితరణ చేయగా ఇట్టి డబ్బులను గ్రంథాలయాల చైర్మన్ రియాజ్ చేతుల మీదుగా విద్యార్థికి అందించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అర్బన్ బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్, నాయకులు గునిగంటి రమేష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, రాష్ట్ర నాయకులు రాపోలు జ్ఞానేశ్వర్, మాజీ కౌన్సిలర్ భోగా భానుమతి విష్ణు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు హరి శంకర్, కొండమడుగు ఎల్ల స్వామి, రాపోలు వేణు, మక్తల నరసింహ, నాయకుల సీత సత్యనారాయణ, చింతకింది రమేష్, అంకం పాండు, తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవానికి సమయం ఆసన్నం

**వనపర్తి నవభూమి:–** పచ్చదనాన్ని పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం వన మహోత్సవానికి శ్రీకారం చుట్టింది. గత బీఆర్ఎస్ హయాంలో హరితహారం పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అందుకోసం వనపర్తి జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల పరిధిలో అధికారులు నర్సరీలను ఏర్పాటు చేసే మొక్కలను పెంచుతున్నారు. వర్షాల ఆధారంగా ఈ నెల మొదటి వారం లేదా రెండవ వారంలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలాలు, చెరువుల గట్లపైన, ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ కేంద్రాలు, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల ఆవరణల్లో మొక్కలు నాటేందుకు ఖాళీ స్థలాలను గుర్తిస్తున్నారు. మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులు కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 58 లక్షల మొక్కలు వనపర్తి జిల్లాలోని 14 మండలాల పరిధిలో 255 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీలను ఏర్పాటు చేశారు. ప్రతీ నర్సరీలో దాదాపు 10 వేల మొక్కలను పెంచుతున్నారు. గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, పోలీస్, నీటి పారుదల, విద్య, వైద్య, విద్యుత్, పశు సంవర్ధక, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈనెలలో జిల్లా వ్యాప్తంగా 50 లక్షల మొక్కలను నాటేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించాలని సంబంధిత శాఖల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పూలు, పండ్ల మొక్కలతో పాటు రోడ్లకు ఇరువైపులా నీడ నిచ్చే



మొక్కలను నాటేందుకు ప్రణాళికలు రూపొందించింది. అలాగే గ్రామ పంచాయతీల్లో ప్రతీ ఇంటికి 6 మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. నర్సరీల్లో గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, తులసి, దానిమ్మ, బొప్పాయి. ఈత, అడవి తంగేడు, వేప మొక్కలతో పాటు ఇతర ఔషధ మొక్కలను నాటనున్నారు. కార్యాచరణ సిద్ధం వన మహోత్సవంలో భాగంగా డీఆర్‌డీవో ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 11.50 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెలలో మొక్కలు నాటేందుకు చర్యలు చేపడతాం. డీఆర్‌డీఏ తరపున ఈనెలాఖరులోగా గుంతలు తీయాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించాం. ప్రతి ఇంటికి 6 చొప్పున పూలు, పండ్లు, ఔషధ మొక్కలు అందజేస్తాం.

# అక్కన్న, మాదన్న ఆలయాలకు మహర్దశ

**బీబీనగర్, నవభూమి:–** అలనాటి చారిత్రక నేపథ్యానికి శిల్పకళ నైపుణ్యానికి నిలువెత్తు చిహ్నాలు అక్కన్న మాదన్న ఆలయాలు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవ్‌పూర్ గ్రామంలో కొలువై ఉన్న చారిత్రక నిర్మాణాలకు మహర్దశ పట్టనుంది గత చరిత్ర వైభవాన్ని చాటి చెప్పేలా అక్కన్న మాదన్న ఆలయాలకు మంచి రోజులు రాబోతున్నాయి. అద్భుత రాతి కట్టడాలు, శతాబ్దాల ప్రాచీన నేపథ్యం కలిగిన ఇక్కడి ఆలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతుంది. వీటిపై ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు సోమవా రం ఆలయాల ప్రాంగణంలో తెలంగాణ పర్యాటక శాఖ జీఎం ఉపేందర్‌రెడ్డి, తెలంగాణ దేవాలయాల ఆర్కిటెక్చర్ బందారు శ్రీనివాస్ గుప్తా తో కలిసి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. నెలరోజుల్లో అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని నిర్ణయించారు. దీంతో ఇక్కడి ఆలయాలు ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి. ఎంతో ఘన చరిత్ర కలిగిన అక్కన్న మాదన్న ఆలయాల ప్రాశస్త్యం ప్రపంచానికి చాటి చెప్పే మంచి రోజులు రానున్నాయి. కాకతీయుల కాలంలో 600సంవత్సరాల క్రితం నిర్మించినవిగా చరిత్రకారులు చెబుతున్నారు. ఈ ఆలయాలు కాల క్రమేణ శిథిలావస్థకు చేరి 400 సంవత్సరాల క్రితం వరకు మట్టి దిబ్బలుగా ఉండేవి. కాగా నిజాం తానీషా ఆస్థానంలో మంత్రిగా, సేనాధిపతిగా పనిచేసిన అక్కన్న మాదన్న సోదరులు ఈ ప్రాంతంలో ఉన్న మట్టి దిబ్బలను పూర్తిగా తొలగించి ఆలయాలను పునర్నిర్మించి విగ్రహాలను ప్రతిష్టించారు. అదే సమయంలో భద్రాచలంలో కంచర్ల గోపన్న (రామదాసు)రామాలయ నిర్మాణం ప్రజల కష్టంతో నిర్మించినందుకు తానీషా రామదాసును బందీఖానా చేయగా, మాదన్నలు ఇక్కడి ఆలయాల నిర్మాణాలను మధ్యలోనే వదిలేసినట్లు ఆలయ చరిత్ర చెబుతుంది. అందుకే ఇక్కడి ఆలయాలు అక్కన్న మాదన్న దేవాలయాలుగా పిలుస్తున్నారు. శిథిలమవుతున్న కట్టడాలు..మహాదేవ్‌పూర్‌లోని చారిత్రక కట్టడాలను పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు



చేరుకున్నాయి. శివపార్వతులు కొలువై ఉన్న రెండు మండపాల వెనుక భాగంలో రాతి స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే చారిత్రక శిల్ప కళ సంపదను పరిరక్షించడంతో పాటు పర్యాటకుల ద్వారా ప్రభుత్వానికి ఆలయానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. సినిమా షూటింగ్‌లకు ప్రసిద్ధి..ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన అక్కన్న మాదన్న ఆలయాలు సినిమా షుటింగ్‌లు, టీవీ సీరియల్స్, ప్రైవేటు ఆల్బమ్స్‌చిత్రీకరణకు ప్రసిద్ధి చెందాయి. పౌరాణిక, చారిత్రక, ఆధ్యాత్మికతతో కూడిన సినిమాలు ఈ ఆలయాల్లో ఎక్కువగా చిత్రీకరిస్తారు. అందులో జగపతిబాబు నటించిన పెదబాబు సినిమా 50శాతం ఇక్కడే చిత్రీకరించారు. శ్రీకాంత హీరోగా శ్రీకృష్ణదేవరాయుల జీవిత చరిత్ర కథాంశంతో రూపొందించిన దేవరాయ సినిమాను ఇక్కడే చిత్రీకరించారు. వీటితో పాటు బతుకమ్మ పాటల చిత్రీకరణ, జానపద గీతాలను ఇక్కడ చిత్రీకరించారు. పురావస్తు శాఖకు అప్పగించాలి ..ప్రస్తుతం అక్కన్న మాదన్న ఆలయాలు శిథిలావస్థకు చేరాయి. చారిత్రక అవశేషాలు ప్రాచీన సంపదను సంరక్షించి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వీటిని సం రక్షించే బాధ్యతను పురావస్తు శాఖకు అప్పగించి నిర్వహణకు కావాల్సిన నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. కళ్లు చెదిరే నిర్మాణ శైలి ..సుమారు 4.25ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయం ఉంది. ఈ ఆలయ నిర్మాణ శైలి అబ్బురపరుస్తోంది. మూడు మండపాలతో ఆలయ నిర్మాణాలను పూర్తిగా రాతితో నిర్మించారు. టన్నుల కొద్ది బరువు గల బండరాళ్లపై కళాకృతులు చెక్కి ఆలయాలను నిర్మించిన తీరు అప్పటి నైపుణ్యానికి అద్దం పడుతోంది. ఎంతో చరిత్ర కలిగిన ఆలయాన్ని ప్రభుత్వాలు పట్టించుకోనందున నిరాధరణకు గురవుతున్నాయి. పర్యాటక అభివృద్ధికి కృషి వందల సంవత్సరాల చరిత్ర కలిగిన అక్కన్న, మాదన్న ఆలయాలను ఆధ్యాత్మికంగా పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. ఈ మేరకు రెండు రోజుల క్రితం తెలంగాణ పర్యాటక శాఖ, జీఎంతో పాటు దేవాలయాల ఆర్కిటెక్చర్, కన్సల్టెన్సీ నిపుణులతో పర్యాటక అభివృద్ధి కోసం సమీక్ష నిర్వహించాం. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధిచేసేందుకు అవసరమైన ప్రణాళిక ను సంబంధిత అధికారులు నెల రోజుల్లో రూపొందిస్తారు. పర్యాటకం అభివృద్ధిపై సీఎం రేవంతరెడ్డి ఎంతో ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని అక్కన్న మాదన్న ఆలయాలతో పాటు మరికొన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నా.

# మెప్మా ఉద్యోగులకు పే స్కేలు అమలు చేయాలని మంత్రి లక్ష్మణ్‌కు మెప్మా ఉద్యోగుల వినతి



**మిర్యాలగూడ నవభూమి జూలై 2:–** నల్లగొండ జిల్లా పట్టణ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం (మెప్మా) ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు వినతిపత్రం నల్లగొండలో బుధవారం సమర్పించారు. నల్లగొండ జిల్లా మెప్మా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోతేపాక బక్కయ్య, ఏడిఎంసిలు పద్మ సరిత, జిల్లా మెప్మా కంప్యూటర్ ఆపరేటర్ జోష్నా పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ఆర్టీసీ ఉద్యోగుల్లో అసంతృప్తి



**మహబూబ్‌నగర్ నవభూమి:–** రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్టీసీ ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందని, సమ్మె అనివార్యమైతే ఇందుకు యజమాన్యం, ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వీవీ కన్వెన్షల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ఆదుకోవాలని, ఎన్నికల ముందు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చాన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రెండు పీఆర్‌సీ బకాయిలతో పాటు సమస్యలు పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని, అప్పుడు ఉద్యోగులు తమ వంతుగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నామని స్పష్టం చేశారు. డిమాండ్ల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలనే ఆలోచనతో అన్ని సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పాటు అవుతున్నాయని, త్వరలోనే సమావేశం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ దిశగానే ప్రతీ జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు సమ్మెకు వెళ్తే అందుకు బాధ్యత ప్రభుత్వం ఇటు యాజమాన్యం వహించాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగుల పని గంటలు పెంచడంతో మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి వెంటేనే ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, డీఎస్ చారి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# గోపాలమిత్ర గోడు వినేదెవరు?

**కొండమల్లేపల్లి నవభూమి:–** అధికపాల దిగుబడిని ఇచ్చే ముర్రా జాతి గేదెలు, జెర్సీ, పుంగనూరు, ఒంగోలు గిత్తల సంతతి పెంపుకోసం కృత్రిమ గర్భాధారణ చికిత్సలు అందించడంలో గోపాలమిత్రలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఏ గ్రామంలోనైనా గేదెలు, పశువులు కానీ ఎదకు వచ్చినప్పుడు ఆ రైతులు గోపాలమిత్రలకు ఫోనచేస్తే ఇంటికి వెళ్లి కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు రకమైన జాతి సంతానం కలిగేలా చేయడం గోపాలమిత్ర నియామక ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ రైతులను చైతన్యవంతులను చేసి పశువుల సంతతిని పెంచడానికి సహకారం అందిస్తారు. వ్యాక్సినేషన, డీవార్మింగ్ వంటి కార్యక్రమాల్లో గోపాలమిత్రల సేవలను వినియోగించుకుంటున్నారు. ప్రతి నెలా దాదాపు 100 నుంచి 120 పశువులకు కృత్రిమ గర్భాధారణకు చికిత్స చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా మేకలు, గొర్రెలకు కూడా ప్రాథమిక వైద్యం అందిస్తుంటారు. అలాగే పశువులకు టీకాలు, నట్టలు, గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయడంలో గోపాలమిత్రులు కీలకంగా వ్యవహరిస్తుంటారు. ప్రస్తుతం ఒక్కొక్కరికీ గౌరవ వేతనంగా రూ.11,000 చెల్లిస్తున్నారు. లక్ష్యాన్ని చేరుకోకుంటే..పశువుల సంఖ్య మేరకు గోపాలమిత్రలకు కృత్రిమ గర్భధారణ చికిత్సను నెలకు 100 నుంచి 120 వరకు చేయాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలు కావడంతో పాడి రైతులు సహజ గర్భధారణకు ప్రాధాన్యమిస్తుంటారు. దీంతో కొంతమంది గోపాల మిత్రలు లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇవే కారణంగా చూపుతూ అధికారులు అంతంతమాత్రంగా ఉన్న గోపాలమిత్రుల వేతనాల్లో కోతలు విధిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి వేతనంతో ఎలా బతకాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10 నెలల వేతనాలు చెల్లించకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అప్పు చేసి కుటుంబ పోషణ మాకు 10 నెలలుగా జీతం రాలేదు. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి.





# సీఎంఆర్ అప్పగింత వేగవంతం చేయాలి

**గద్వాల నవభూమి:-** నీతి ఆయోగ్ ర్యాంకింగ్‌లో జాతీయ స్థాయిలో గట్టు బ్లాక్‌కు 5వ స్థానం దక్కించుకున్నదని జోగులాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. భవిష్యత్తులో అగ్రస్థానం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి ఆయోగ్ విడుదల చేసిన 2024-25 క్యూ4 డెల్టా ర్యాంకింగ్‌లో గట్టు బ్లాక్ దేశంలో 5వ స్థానం, జోన్-3లో 2వ స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ విజయానికి గుర్తింపుగా గట్టు బ్లాక్‌కు నీతి అయోగ్ నుంచి కోటి రూపాయల పురస్కారం దక్కింద న్నారు. ఈ విజయాన్ని సాధించేందుకు కృషి చేసిన గట్టు మండల అధికారులు, విభాగాధిపతులు, ఫ్రంట్ లైన్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో 100 శాతం కేఐపీ లక్ష్యసాధన కోసం ఇదే అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే ఆరోగ్య శాఖకు సహకరిస్తున్న ఎస్‌బీఐ సంజీవని, భవిష్యభారత్, టీచ్ ఫర్ చేంజ్, ఎంవీ ఫౌండేషన్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం గట్టు బ్లాక్ కంపోజిట్ స్కోర్ 69.43గా ఉందని, దానిని మరింత మెరుగుపరిచి 100 శాతం లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీపీవో నాగేంద్రం, జిల్లా సంక్షేమాధికారి సునంద, ఎంపీడీవో చెన్నయ్య, ప్రోగ్రాం అధికారి సంధ్యారాణి, అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి



**చౌటుప్పల్, నవభూమి:-** వివిధ రోగాలతో ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్‌అక్తర్ అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను చైర్మన్ పరిశీలించారు. ఆస్పత్రిలోని మెడికల్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడిక ల్ కేర్, జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, ఎక్స్‌రే తదితర వార్డులను పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవన పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆస్పత్రిలో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆస్పత్రి నిర్వహణ తీరు సం తృప్తికరంగా ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారిలో జీవన నాణ్యతను మెరుగుపరచడానికి పాలియేటివ్ కేర్ ద్వారా ఆసుపత్రిలో రోగుల కు మంచి సేవలు అందిస్తున్నారని, ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉన్న వారికి సైతం వారి ఇంటి దగ్గర మెరుగైన వైద్యం అందించడం అభినందనీయమన్నా రు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చైర్మన్‌ను ఆదేశించారు. తమ పరిశీలనలో గుర్తించిన అంశాలపై అవసరమైతే ప్రభుత్వానికి సూచనలు చే స్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ చిన్నా నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో య శోద, వైద్యులు అలివేలు, చింతకింది కాటంరాజు, అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి



**భువనగిరి నవభూమి:-** మండలంలోని బీఎన్‌తిమ్మాపూర్ నిర్వాసితులకు కేటాయించిన స్థలంలో మౌలిక వసతులు కల్పించాలని భు వనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ హనుమంతురావుతో కలిసి నిర్వాసితులకు కేటాయించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ఎత్తిపోతల పథకం లో భాగంగా బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు భువనగిరి పట్టణశివారులో హుస్సేనాబాదలోని సర్వే నెం.107 లో 1067మంది నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింది ఇంటి స్థలాలు కేటాయించినట్లు తెలిపారు. తాగునీటి వసతి, డ్రైనేజీ, సీసీరోడ్డు నిర్మాణం త్వరగా చేపట్టాలన్నారు. నిర్వాసితులకు కావాల్సిన అన్ని సదుపాయాల కల్పన కు పంచాయతీరాజ్, రెవెన్యూ, ఇరిగేషన్, మునిసిపాలిటీ తదితర శాఖలు సమష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసితులంతా వెంటనే ఇళ్ల నిర్మాణా లు పూర్తిచేసుకోవాలన్నారు.బీయన్‌తిమ్మాపూర్‌కు సంబంధించి మరో రూ.150 కోట్ల పరిహారం అందించే విధంగా సీఎం, మంత్రుల దృష్టికి తీసుకవెళ్తామన్నా రు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఆర్డీవో ఎం. కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఎన్ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, ఎడ్ల సత్తిరెడ్డి, దర్శన్ రెడ్డి, ఉడుత ఆంజనేయులు, జిన్న మల్లేశం, జిన్న నర్సింహ, పిన్నం రాజు, తంగెళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, పో తంశెట్టి వెంకటేశ్వర్లు, తాడూరి నర్సింహ, పిట్టల బాలరాజు, తోటకూర వెంకటేశ్ యాదవ్, మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్, డీఈలు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**భువనగిరి-నవభూమి:-** నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎం.హనుమంతరావు హెచ్చరించారు. కలెక్టరేట్‌లో మంగళవారం లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరమని, జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. చట్ట విరుద్ధంగా స్కానింగ్ చేసినట్లు నిరూపణ అయితే అనుమతు లు రద్దుచేసి జరిమానాతోపాటు క్రిమినల్ చర్యలు తీ సుకుంటామన్నారు. లింగ నిర్ధారణ ఫిర్యాదులకోసం టో ల్ ఫ్రీ నెం:8074261809కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డాక్టర్స్ డే కేక్ కట్‌చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఏ.భాస్కరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎం.మనోహర్,అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, డి ప్యూటీ డీఎంహెచ్‌వోలు యశోద, శిల్పిని తదితరులున్నారు.మోటకొండూరు: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని కిచెన్‌ను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అం దించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడగా వర్షం వచ్చినప్పుడు గదులు కురుస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటికి వెంటనే మరమ్మతులు చేయిస్తానని, రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీవో జ్యోతి, ఎంపీవో చంద్రశేఖర్ ఉన్నారు.




### సిగాచి పేలుడుపై కమిటీ ఏర్పాటు..

# నివేదికకు గడువు విధించిన సర్కార్

**సంగారెడ్డి, నవభూమి:-**పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి పరిశ్రమలో భారీ పేలుడుపై దర్యాప్తునకు నలుగురు సభ్యులతో కూడిన కమిటీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ఘటనపై విచారణ జరిపి నెల రోజుల్లో నివేదిక అందజేయాలని ఆ కమిటీకి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు.నిపుణుల సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశామని.. ఈ పేలుడు ఘటనకు సంబంధించిన అంశాలు పరిశీలించడం.. సిఫార్సులతోపాటు వివరణాత్మక నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ కమిటీకి చైర్మన్‌గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు వ్యవహరిస్తారు. మరో ముగ్గురు సభ్యులు ఉంటారు.నలుగురు సభ్యుల కమిటీ వివరాలు..కమిటీ ఛైర్మన్ డాక్టర్ బి. వెంకటేశ్వరరావు. సైంటిస్ట్, సీఎస్ఐఆర్, ఐఐసీటీ సభ్యులుగా..1) డాక్టర్ టి. ప్రతాప్ కుమార్, చీఫ్ సైంటిస్ట్, సీఎస్ఐఆర్, ఐఐసీటీ 2) డాక్టర్ సూర్య నారాయణ, రిటైర్డ్ సైంటిస్ట్, సీఎస్ఐఆర్, ఐఐసీటీ హైదరాబాద్. చీఫ్ సైంటిస్ట్, 3) డాక్టర్ సంతోష్ ఘుగే, సేఫ్టీ ఆఫీసర్, సీఎస్ఐఆర్, ఎన్‌సీఎల్, పుణె ఈ కమిటీ పరిశీలించే అంశాలు..1) ప్రమాదానికి గల కారణాలు గుర్తించి, యూనిట్‌లో కార్మికుల భద్రత కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు పాటిస్తున్నారా? లేదా అనేది గుర్తించడం.2) పారిశ్రామిక విభాగంలో కంపెనీ యాజమాన్యం అనుసరించాల్సిన రసాయన, పారిశ్రామిక ప్రక్రియల లేకపోవడం.. లేదా సమ్మతి లేకపోవడం లేకుంటే ఉల్లంఘనలకు పాల్పడ్డారా? అనే కోణం విచారణ జరపడం.3) భవిష్యత్తులో రసాయన, ఔషధ పారిశ్రామిక యూనిట్లలో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా.. ఈ కమిటీ కీలక సూచనలు అందించాల్సి ఉంటుంది.సిగాచి ప్రమాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రకటన..ఇస్నాపూర్ మండలం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఐలా కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. వారి కుటుంబ సభ్యులకు భోజనం, తాత్కాలిక నివాసంతోపాటు రవాణా తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. అలాగే బాధితులు వారి వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఇక ఒడిశా, బిహార్ తదితర రాష్ట్రాల అధికారులు సైతం సహాయక చర్యలు అందిస్తున్నారని తెలిపారు.ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో మొత్తం 143 మంది ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. వారిలో 60 మంది సురక్షితంగా ఉన్నారని పేర్కొన్నారు. 35 మంది గాయపడి.. చికిత్స పొందుతున్నారన్నారు. 38 మంది మృతి చెందారని తెలిపారు. వారిలో 18 మంది మృతదేహాలను గుర్తించామని.. వాటిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని చెప్పారు. మరో 20 మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు.10 మంది ఆచూకీ లభ్యం కాలేదని పేర్కొన్నారు. డీఎన్‌ఏ ఫలితాల కోసం 18 నమూనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు ఇంకా రెండు మృతదేహాల నమూనాలు సేకరించాల్సి ఉందన్నారు. 36 మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తయిందని వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.1,00,000 చొప్పున నగదు మంజూరు చేసినట్లు చెప్పారు. గాయపడిన వారికి రూ.50,000 చొప్పున నష్టపరిహారం అందించామని వివరించారు.ఆచూకీ తెలియని 10 మంది కార్మికుల కుటుంబాలకు రూ.10,000 చొప్పున తాత్కాలిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.



# పాశమైలారం ఘటన దురదృష్టకరం









**సంగారెడ్డి, నవభూమి:-**పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 48 మంది మృతదేహాలు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని చెప్పారు. ఇంకా 11 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందన్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో ఘటన స్థలాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు.ఎ౹శ్రీఖతీఖఎ.యజూస్త్ర%అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుందన్నారు. గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు, లంచాల కోసం జరుగుతున్నాయా..? లేక నామ్ కి వాస్తు ప్రకారం జరుగుతున్నాయా..? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు.ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పొట్ట కూటి కోసం వచ్చి.. ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంతో 46 మంది చనిపోవటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. సిగాచి సంస్థలకు మరో మూడు పరిశ్రమలు ఉన్నాయని.. వాటిని సైతం తనిఖీ చేయాలన్నారు.ఈ ఘటనలో మృతి చెందిన వారి జాబితా వచ్చిన తర్వాత ఆ యా రాష్ట్రాల వారికి తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పరిశ్రమల ప్రాంతంలో కచ్చితంగా అంబులెన్స్ ఉండే విధానం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకరిస్తామని స్పష్టం చేశారు.శిథిలాల కింద మృతదేహాల కోసం పోలీస్ జాగిలాలను వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతానంటే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదంటూ విలేకర్లు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా సమాధానమిచ్చారు.

# అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

**వనపర్తి నవభూమి:-** అకస్మాత్తుగా వరదలు సంభవిస్తే ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో విపత్తు నిర్వహణపై లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వా తావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు, జిల్లాలోని అమరచింత, ఆత్మకూరు, చిన్నంబావి, కొత్తకోట, పెబ్బేరు తదితర ప్రాంతాల్లో అధిక వర్షాలతో కృష్ణానది ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా ఆయా మండలాల్లో లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రజలు, జంతువులకు ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్త వహించాలని సూచిం చారు. వరదలు వస్తే రోడ్డు, వంతెనలు, కాజ్‌వేలపై నుంచి మనుషులు, వాహనాలు దాటే ప్రయత్నంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని, కలెక్టరేట్‌తో పాటు మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశిం చారు. 24/7 సిబ్బందిని నియమించడం వంటి ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. వరదలు తగ్గిన తర్వాత ప్రబలే వ్యాధులపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ముఖ్య ప్రణాళికాధికారి భూపాల్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్, కొత్తకోట సీఐ శివకుమార్, అగ్నిమాపక శాఖ అధికారులు, తహసీల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతానికి గురైన రైతు



**వేములపల్లి, నవభూమి:-** విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిన రైతు ప్రాణాలను 108 వాహన సిబ్బంది సీపీఆర్ చేసి కాపాడారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రం శివారులో మంగళవారం జరిగింది. బాధిత రైతు కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం ఇస్కబాయిగూడెం గ్రామానికి చెందిన రైతు వల్లపుదాసు చంద్రయ్య వేములపల్లి గ్రామ శివారులోని తన పొలంలోని బోరుబాయి వద్ద మోటార్ బిగిస్తుండగా విద్యుదాఘాతానికి గురై పడిపోయాడు. సమీపంలోని రైతు మంచికంటి వెంకట్‌రెడ్డి గమనించి ఫోన ద్వారా 108 వాహన సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది వెలిజాల సైదులు, పగిళ్ల జానకిరాములు అపస్మారక స్థితిలో ఉన్న చంద్రయ్యకు సీపీఆర్ అందించగా స్పృహలోకి వచ్చాడు. వెంటనే అతడిని 108 వాహనంలో మెరుగైన వైద్య చికిత్స కోసం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో చంద్రయ్యకు ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిని వారి కుటుంబసభ్యులు, రైతులు అభినందించారు.

## చిట్టీలు, అధిక వడ్డీల పేరిట రూ.1.50కోట్లు వసూలు



**మిర్యాలగూడ నవభూమి:-**చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ, అధిక వడ్డీ ఇస్తామంటూ అప్పు తీసుకుని రూ.1.50కోట్లు సొంతానికి వాడుకున్న నిర్వాహకుడిని, దివాళా పిటీషన (ఐపీ) పెట్టేందుకు సహకరించిన మరో ముగ్గురిని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టూటౌన పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం టూటౌన పోలీస్‌స్టేషనలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సోమనర్సయ్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన కటకం సైదిరెడ్డి కొన్నేళ్లుగా పట్టణంలోని శాంతినగర్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటూ బియ్య వ్యాపారం చేస్తూ స్థానికులకు సన్నిహితంగా మెలిగేవాడు. దీంతోపాటు అనుమతి లేకుండా సంతోషనగర్, శాంతినగర్, రెడ్డికాలనీల్లో రూ.5లక్షల నుంచి రూ.10లక్షల విలువైన చిట్టీ వ్యాపారం నడుపుతున్నాడు. 42మంది వినియోగదారుల నుంచి వసూలు చేసిన చిట్టీ డబ్బులతోపాటు మరికొంతమందికి అధిక వడ్డీ ఆశ చూపి తీసుకున్న నగదు మొత్తం రూ.1.50కోట్లు వారికి చెల్లించాల్సి ఉంది. తీసుకున్న అప్పు, చిట్టీల డబ్బు చెల్లింపును ఏడాదిగా వాయిదా వేస్తున్నాడు. ఈ నేపథ్యంలో జూన 17వ తేదీన శాంతినగర్‌లో ఉంటున్న సైదిరెడ్డి ఇంటికి తాళం వేసి ఉండటం, ఫోన స్విచ ఆఫ్‌లో ఉండటంతో బాధితులు జూన 24వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు సైదిరెడ్డి రూ.1.50కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈ విషయమై గతంలో ప్రశ్నించినపుడు తమను బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.దివాళా పిటీషన పెట్టేందుకు వచ్చి...కోర్టులో దివాళా పిటీషన దాఖలు చేసేందుకు న్యాయవాదిని సంప్రదించే క్రమంలో సైదిరెడ్డి స్థానికుల కంటపడకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షనహాల్ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్‌ఐ హరీషరెడ్డి సిబ్బందితో అక్కడికి వెళ్లగా పారిపోయేందుకు యత్నించిన సైదిరెడ్డిని అదు పులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. సైదిరెడ్డి నుంచి 46చిట్టీ పుస్తకాలు, రూ.72 లక్షలు అప్పు ఉన్నట్లుగా నిర్ధారించే 50ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఐపీ దాఖలు చేసేందుకు శాంతినగర్‌కాలనీకి చెందిన సైది రెడ్డి సోదరుడు కటకం వెంకట్‌రెడ్డి, ముత్తిరెడ్డికుంటకు చెందిన మామిళ్ల వెంకన్న, రాంనగర్‌కు చెందిన గుణగంటి జానయ్య, మరో ఇద్దరు సహకరించినట్లు విచారణలో తెలసుకున్నారు. సైదిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకన్న, జానయ్యలను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని ఎస్‌ఐ తెలిపారు. డీఎస్పీ రాజశేఖర్‌రాజు సారధ్యంలో కేసు విచారణ కొనసాగుతోందన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్‌ఐలు రాంబాబు, హరీషరెడ్డి పాల్గొన్నారు.

## వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

**రెబ్బెన, నవభూమి:-** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి సీతారాంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వార్డులు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యసేవల కోసం వచ్చే ప్రజలకు సకాంలో మెరుగైన వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమునా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా ప్రారంభించాలన్నారు. అలాగే పలు పాఠశాలలను కూడా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సూర్యప్రకాష్, మండల వ్యవసాయాధికారి, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

